రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# చీకటిపై వెలుగు, చెడుపై మంచికి ప్రతీక దీపావళి

**-వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ పట్టణంలోని వివిధ వ్యాపార దుకాణాలలో లక్ష్మిపూజకు హజరైన వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

**వికారాబాద్,నవంబరు 13, ప్రభాతవార్త :**
చీకటిపై వెలుగు చెడుపై మంచికి ప్రతిగా దీపావళి పండుగ అని వికారాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. దీపావళి పండుగ సందర్భంగా ఆదివారం రాత్రి వికారాబాద్ పట్టణంలోని వివిధ వ్యాపార దుకాణాలలో ఏర్పాటు చేసిన లక్ష్మి పూజలలో పాల్గొన్నారు. ఈసందర్భంగా వికా రాబాద్ ఎమ్మెల్యే మెతుకు అనంద్ మాట్లాడుతూ...దీపావళి అంటే చీకటి పై వెలుగు, చెడు పై మంచి, నిరాశపై ఆశ యొక్క విజయాన్ని సూచించే పండుగ అన్నారు.మన మందరం ఇళ్లలో దుకాణాలలో దీపాలు,కొవ్వొత్తులను వెలిగించి, సంపద,అదృష్టం,శ్రేయస్సుకు ప్రతీక అయిన లక్ష్మీ దేవిని ప్రత్యేకంగా పూజిస్తామన్నారు.వికారాబాద్ నియోజవర్గంతో పాటు జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలు, సిరి సంపదలు సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమం సమ పాలుగా అందిస్తూ దేశంలోనే మెరుగైన స్థితిలో తెలంగాణను తీసుకువెళ్లాడని అన్నారు. మరొకసారి బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఏఎంసీ వైస్ చైర్మన్ మేక చంద్రశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్ ఆనంత్‌రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ విజయకుమార్, బారాధి కృష్ణ, బుచ్చిబాబు గౌడ్, రాజమల్లు, బోండాల శ్రీనివాస్, గిరీష్ కొఠారి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు ఇబ్రహీంపట్నంకు సిఎం కెసిఆర్ రాక

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 13, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ అధినేత, సీఎం కెసిఆర్ నేడు ఇబ్రహీంపట్నంకు రానున్నారు. సాధారణ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కేంద్రంలోని ఆర్డీ ఓ కార్యాలయం ఏదురుగా నిర్వహించే ప్రజాఆశీర్వాద సభలో ఆయన పాల్గొంటారు. మధ్యాహ్నం 3:00గంటలకు సీఎం కెసిఆర్ ఇబ్రహీంపట్నంకు చేరుకోనున్నట్లు స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి,ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి తెలిపారు. కెసిఆర్ రాక కోసం హెలిప్యాడ్‌ను సిద్ధం చేశారు. సభ నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేసారు.సీఎం సభ నేపథ్యంతో ఆ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు.నాయకులంత జన సమీకరణలో నిమగ్నమయ్యారు.ఈ సభకు సుమారు 50 వేల మంది రానున్నట్లు పార్టీ వర్గాలు చేబుతున్నాయి. ఏర్పాట్లను సోమవారం బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డితో కలిసి రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెర్ సత్తు వెంకటరమణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ చంద్రయ్య, ఎంపిపి కృపేష్, నర్మదాలు పరిశీలించారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని నాయకులు, పార్టీ శ్రేణులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకుందాం

**-కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఆశీర్వదించండి**
**-కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్**

**వికారాబాద్,నవంబరు 13, ప్రభాతవార్త :**
తెలంగాణ కోసం ఆత్మబలిదానాలు చేసుకున్న వారిని చూసి చలించి సోనియమ్మ తెలంగాణ ఇస్తే,కేసీఆర్ తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చి ఉద్యోగాలు భర్తీ చేయక నిరుద్యోగుల ఉసురు తీస్తున్నారని వికారాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. సోమవారం నాడు వికారాబాద్‌లోని మైలార్ దేవరంపల్లి, పిలారం, రాళ్లచ్చిటంపల్లి, బూరుగుపల్లి, మద్గుల్ చిట్టంపల్లి, రాజీవ్ గృహకల్పలలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేశారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్‌కు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర ఏర్పాటుకు సోనియమ్మ కృషి చేసిందని, దేశం కోసం ప్రాణాలు, పదవులు త్యాగం చేసిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. దేశానికి స్వాతంత్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, దేశం కోసం ప్రాణాలు పదవుల ు త్యాగం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. పేదల పక్షాన నిలుచే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. కేసీఆర్ పాలనలో పేదవారు పేదవారు గానే ఉండిపోయారని, పేదవారి సంక్షేమానికై సోనియాగాంధీ 6,గ్యారంటీ పథకాలను అందించనుందని, పథకాలన్నీ కూడా పేద ప్రజల సంక్షేమం కోసమన్నారు.వచ్చే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తిరిగి రేవంత్ రెడ్డి హయాంలో ఇందిరమ్మ పాలన రాబోతుందని అన్నారు.అనంతరం గ్రామస్తులందరికీ ఆరు సంక్షేమ పథకాల గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి,నాయకులు జఫ్ఫార్,మహిపా ల్‌రెడ్డి ఉన్నారు.



పిల్లారం గ్రామంలో ఎన్నికల ప్రచారం మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం ప్రసాద్‌కుమార్




**-దీపావళికి అధికంగా పేలిన టపాసులు**
**-శృతిమించిన శబ్ధ, వాయు కాలుష్యం**
**-గతేడాదితో పోలిస్తే పెరిగిన కాలుష్యం**
**-అన్ని ప్రాంతాల్లోనూ పరిమితికి మించిన 'ధ్వని'**







**హైదరాబాద్, నవంబరు 13 ప్రభాతవార్త**
నగరంలో ఈసారి దీపావళికి టపాసుల మోత మోగింది.బాణసంచా వినియోగం గతేడాది కంటే అధికమైంది. ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయే వరకు పలు ప్రాంతాల్లో చిన్నారులు, యువత, పెద్దలు అన్నతేడాలేకుండా అన్నివర్గాలవారు ఆకాశంలో రంగురంగుల హరివిల్లును ఏర్పరిచే మతాబులుకాల్చారు. వీటితోపాటు అధిక శబ్దాలు వెలువడే టపాసులు పేల్చడంతో పలు ప్రాంతాల్లో 90 నుంచి 100 డెసిబుల్స్ పైగా శబ్ధ కాలుష్యం నమోదైనట్లు కాలుష్య నియంత్రణ మండలి ప్రాథమిక ఆధ్యయనం తేలిపింది. నగర వ్యాప్తంగా వివిధ రకాల మతాబుల పేలుళ్లతో సల్ఫర్ డై ఆక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్ తదితర కాలుష్య కారకాల మోతాదు కూడా పెరిగినట్లు స్పష్టమైంది. రెసిడెన్షియల్, ఇండస్ట్రియల్, కమర్షియల్..ఇలా అన్ని ప్రాంతాల్లోనూ పరిమితికి మంచి ధ్వని కాలుష్యం నమోదు కాగా, గాలిలో కాలుష్య ఉద్గారాల పరిమితి పెరిగింది. ఈ మేరకు కాలుష్య నియంత్రణ మండలి (పిసిబి) అధికార వర్గాలు దీపావళికి సంబంధించిన ప్రాథమిక సమాచారం వెల్లడించారు. నివాస ప్రాంతాల్లో గతేడాది ధ్వని కాలుష్యం సరాసరి (ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు 74 డెసిబెల్స్ నమోదైతే..ఈసారి అది 100 డెసిబెల్స్‌కు పెరిగింది. నిబంధనల మేరకు రెసిడెన్షియల్ ప్రాంతాల్లో 65 డెసిబెల్స్‌కు మించరాదు. వాణిజ్య ప్రాంతాల్లో గతేడాది 81 డెసిబెల్స్ నమోదైతే..ఈసారి 92 డెసిబెల్స్‌కు పెరిగింది. వాస్తవానికి ఈ ప్రాంతాల్లో 65 డెసిబెల్స్‌కు మించరాదు. ఇక పారిశ్రామిక ప్రాంతాల్లో రాత్రి 10 గంటల తర్వాత టపాసుల మోతమోగిందని పిసిబి వర్గాలు పేర్కొంటున్నాయి. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు 64 డెసిబెల్స్ ఉంటే..ఆ తరా ్వత రాత్రి 10 నుంచి ఉదయం 6 గంటల వరకు 91 డెసిబెల్స్‌కు పెరిగింది.

సల్ఫర్ డై ఆక్సైడ్ క్యూబిక్ మీటరు గాలిలో 80 మైక్రోగ్రాములు మించరాదు. టఫాసులు అత్యధికంగా కాల్చినప్పుడు క్యూబిక్ మీటరు గాలిలో సల్ఫర్ డై ఆక్సైడ్ 450-500 మైక్రోగ్రాములకు చేరుకుంటుంది. దీంతో ఊపిరితిత్తులకు హాని కలుగుతుంది. బ్రాంకైటిస్ తీవ్రమైన దగ్గు తప్పదు. ఇక నైట్రోజన్ ఆక్సైడ్ పరిమితి క్యూబిక్ మీటరు గాలికి 80 మైక్రోగ్రాములు మించరాదు. టపాసులు అత్యధికంగా కాల్చినప్పుడు దీని మోతాదు క్యూబిక్ మీటరు గాలిలో 450-500 మైక్రో గ్రాముల వరకు పెరుగుతుంది. దీంతో కళ్లు ముక్కు మండుతాయి. శ్వాసకోశాలకు తీవ్ర చికాకు కలుగుతుంది.శ్వాసకోశ, బ్రాంకైటీస్, చికాకును కలిగించే సల్ఫర్ దయాక్సైడ్, కళ్లు, ముక్కు మండేలా చేసే ఆక్సైడ్స్ ఆఫ్ నైట్రోజన్ సాధారణ రోజుల్లో కంటే దాదాపు రెట్టింపు స్థాయిలో నమోదైందని పిసిబి వర్గాలు పేర్కొంటున్నాయి ఓవైపు కాలుష్యం పెరగ్గా..మరో వైపు టపాసుల విక్రయాలు ఆశాజనకంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో కాలుష్యం తీవ్ర స్థాయిలో నమోదు కావడానికి కారణం గాలిలో తేమ శాతం ఎక్కువా ఉండడమేనని తెలుస్తోంది. గాలిలో తేమ శాతం ఎక్కువగా ఉన్నప్పుడు టపాసుల నుంచి వెలువడే కాలుష్య ఉద్గారాలు త్వరలో గాలిలో కలసిపోయే ఆస్కారం ఉండదు. దీంతో ఆయా ప్రాంతాల్లో చుట్టుముట్టడంతో కాలుష్యం ఎక్కువగా నమోదైందని పేర్కొంటున్నారు.ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్‌ను పరిశీలిస్తే అత్యధికంగా సనత్‌నగర్‌లో 361, బొల్లారంలో 300 నమోదైంది. ఈ మేర స్థాయి ఆరోగ్యానికి హానికరమని వైద్యులు కూడా పేర్కొంటున్నారు.

# కాలుష్యపు కోరల్లో కేజిబివి పాఠశాల

**-రోగాల బారిన పడుతున్న విద్యార్థినీలు**
**-ఆందోళన చెందుతున్న విద్యార్థినీల తల్లిదండ్రులు**



మాట్లాడుతున్న కేజిబివి విద్యార్థినీలు

**పెద్దేముల్, నవంబరు 13, ప్రభాతవార్త:**
పెద్దేముల్ మండలం మారెపల్లి కేజిబివి పాఠశాల కాలుష్యపు కోరల్లో చిక్కుకుంది. ఫలితంగా విద్యార్థినీలు ఆయా రోగాల బారిన పడటంతో వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇంత జరుగుతున్న సంబందిత అధికారులు పర్యవేక్షించకపోవడం దారుణమని పలువురు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. మారెపల్లి కేజిబివి పాఠశాలలో సుమారు 356 మంది విద్యార్థినీలు విద్యనభ్యసిస్తున్నారు. సాయంత్రం 6 గంటలు అయితే చాలు పాఠశాల చుట్టు పక్కల ఉన్న సుద్ద ఫ్యాక్టరీల నుంచి వచ్చె దుర్గందపు వాసనను విద్యార్థినీలు, పాఠశాల సిబ్బంది భరించలేక పోతున్నారు. తెల్లవార్లు ఆయా ఫ్యాక్టరీలు నడవడం వల్ల వాటి నుంచి వెలువడే విషవాయువుల ద్వారా విద్యార్థినీలు,సిబ్బంది ఆయా రోగాల బారిన పడుతున్నారు. తమ బాధలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడంలేదని విద్యార్థినీలు వాపోతున్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించిన తమ గోడు పట్టించుకునే నాథుడేలేరని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైన సంబందిత అధికారులు స్పందించి కాలుష్యపు వెదజల్లుతున్న ఫ్యాక్టరీలపై దృష్టిసారించి తమ సమస్యను పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఫిర్యాదులు, సలహాలు, సూచనల కోసం పరిశీలకులను సంప్రదించవచ్చు

**-మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 13, ప్రభాతవార్త**
ఫిర్యాదులు, సలహాలు, సూచనల కోసం ఎన్నికల పరిశీలకును సంప్రదించవచ్చని మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి పార్టీల అభ్యర్థులు, ప్రజాప్రతినిధులు,నాయకులు, ప్రజలు కేంద్ర ఎన్నికల పరిశీలకులకు ఫిర్యాదులు చేయవచ్చని, సలహాలు, సూచనల కోసం కూడ వారిని సంప్రదించవచ్చని అన్నారు. మేడ్చల్ ఎన్నికల సాదారణ పరిశీలకులు ఎస్‌కె జైన్, మల్కాజ్‌గిరి, ఉప్పల్ నియోజకవర్గాల సాదరణ పరిశీలకు పూర్వాగార్గ్, కుత్బుల్లాపూర్,కూకట్‌పల్లి ఎన్నికల పరిశీలకులు అమన్‌మిట్టల్‌లను కేంద్రం నియమించిందని వీరిని ఎన్నికలకు సంబంధించి అందరు సంప్రదించవచ్చున్నారు. ప్రతి రోజు మేడ్చల్ రిటర్నింగ్ ఆఫీస్‌లో 12నుంచి 1గంట వరకు నేరుగ కలవవచ్చున్నారు. మల్కాజ్‌గిరి, ఉప్పల్ పరిశీలకులను కలెక్టరేట్‌లోని ఎఫ్-26లో ప్రతి రోజు సాయంత్రం 4నుంచి 5గంటల వరకు కలవచ్చున్నారు. కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లికి ఎన్నికల సాదారణ పరిశీలకు అమన్ మిట్టల్‌ను ఫోన్ నెంబరు 73370 47778ను ప్రగతినగర్‌లో ప్రతిరోజు సాయంత్రం 4నుంచి5గంటల వరకు ఉంటుందన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి వరకు పరిశీలకులు జిల్లాలోనే ఉండి అందుబాటులో ఉంటూ పరిశీలిస్తారని కలెక్టర్ గౌతమ్ తెలిపారు.

# ఘోర అగ్నిప్రమాదం

**-నాంపల్లిలోని అపార్టుమెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌లో కారు రిపేర్ చేస్తుండగా చెలరేగిన మంటలు**
**-కెమికల్ డ్రమ్ముల కారణంగా పైఅంతస్తులకు మంటలు**
**-తొమ్మిది మంది సజీవ దహనం**
**-మీర్‌పేట్, పాతబస్తీలోనూ అగ్నిప్రమాదాలు..భారీ ఆస్తి నష్టం**



**హైదరాబాద్ నవంబరు 13 ప్రభాతవార్త :**
పండగ పూట అగ్నిప్రమాదం తీవ్ర విషాదం నెలకొంది. కొందరు ప్రాణాలు కోల్పోగా, మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి. కొన్ని చోట్ల భారీ ఆస్తి నష్టం జరిగింది. నగరంలో సోమవారం ఉదయం 9.30 గంటలకు భారీ అగ్నిప్రమాదం జరిగింది. నాంపల్లిలోని బజార్‌ఘట్‌లోని హిమాలయ హోటల్ ఎదురుగా ఉన్న ఓ నాలుగు అంతస్తుల అపార్టుమెంట్‌లో మంటలు చెలరేగి నాలుగు అంతస్తులకు మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో దట్టమైన పొగ తీవ్రతతో ఊపిరాడక 9మంది మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు మహిళలు ఉన్నారు. ఘటనాస్థలికి నాలుగు ఫైరింజన్లతో అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. భవనంలోని గ్రౌండ్‌ఫ్లోర్‌లో గ్యారేజ్ ఉండటంతో కారు రిపేర్ చేస్తుండగా మంటలు వచ్చాయి. అదే సమయంలో అక్కడ డీజిల్, కెమికల్ డ్రమ్ములు ఉండటం..వాటికి మంటలు అంటుకోవడంతో ప్రమాద తీవ్రత పెరిగింది. దీంతో పక్కనే అపార్టుమెంట్లలో ఉంటున్నవారు భయాందోళనకు గురయ్యారు. గ్యారేజీలో ఉన్న మిగతా కెమికల్ డబ్బాలను అగ్నిమాపక సిబ్బంది బయటకు తీసుకొచ్చారు.ప్రమాదంలో గ్యారేజ్‌లో ఉన్న పలు వాహనాలు అగ్నికి అహుతయ్యాయి. ఘటనాస్థలంలో జిహెచ్ఎంసి, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది సహాయ చర్యలు చేపట్టారు. నిచ్చెనల సహాయంతో భవనంలోని మహిళలు, చిన్నారులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ఈ భవనంలో మొత్తం 60 మంది నివసిస్తున్నట్లు సమాచారం.ఈ అగ్నిప్రమాదంలో 21 మంది అస్వస్థతకు గురైనట్లు పోలీసులు తెలిపారు. వారిలో 8 మంది అపస్మారస్థితిలో ఉన్నారని, వారందరినీ ఉస్మానియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

**అమీర్‌పేట, పాతబస్తీలోనూ అగ్నిప్రమాదాలు...**
దీపావళి పండుగ కొందరికి బాధ కలిగించింది. అగ్నిప్రమాదం కారణంగా భారీగా ఆస్తి నష్టం జరిగింది. అమీర్‌పేట, పాతబస్తీలో సోమవారం ఉదయం రెండు వేర్వేరు అగ్నిప్రమాదాలు సంభవించాయి. అమీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని మధురా నగర్‌లోని ఓ ఫర్మీచర్ గోదాంలో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో గోదాంలో ఉంచిన లక్షల విలువైన ఫర్మీచర్ దగ్ధమైంది. పాతబస్తీలో తెల్లవారుజామున అగ్నిప్రమాదం జరిగింది. పురానీ బస్తీలోని శాలిబండ ప్రాంతంలోని బజాజ్ ఎలక్ట్రానిక్స్ షోరూమ్‌లో మంటలు చెలరేగాయి. ఈ అగ్నిప్రమాదంలో దుకాణంలో ఉంచిన ఎలక్ట్రానిక్ వస్తువులు, ఫర్మీచర్ దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిప్రమాదక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పారు. మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని బలాజీ హిల్స్‌లో అగ్నిప్రమాదం జరిగింది. దీపావళి సందర్భంగా పుస్తకాల షాపులో పూజలు చేసిన యజమాని దీపాలు వెలిగించి దుకాణం మూసేసి వెళ్లారు. దీపం దగ్గర ఉన్న పుస్తకాలకు మంటలు అంటుకున్నాయి. మంటలు చెలరేగడంతో బుక్‌స్టోర్‌తో పాటు పక్కనే ఉన్న టైలర్ షాప్ పూర్తిగా దగ్ధమైంది. సమాచారం. అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగలేదని పోలీసులు తెలిపారు.



# మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగా 261నామినేషన్లు

**-వీటిలో సక్రమంగా 190 నామినేషన్లు**
**-71నామినేషన్లు తిరస్కరణ**
**-మేడ్చల్‌లోనే అత్యధిక నామినేషన్లు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 13, ప్రభాతవార్త**
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ 261నామినేషన్లు అందటంతో వీటిలో సక్రమంగ 190ఉన్నట్లు, 71నామినేషన్లు తిరస్కరించబడినట్లు మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. సోమవారం జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాల వారీగ ఎన్నికల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో నామినేషన్ల పరిశీలన కార్యక్రమం జరిగింది. మేడ్చల్‌లో 105నామినేషన్లు రాగ వీటిలో 67నామినేషన్లు సక్రమంగ ఉన్నట్లు, 38నామినేషన్లు తిరస్కరించబడినట్లు తెలిపారు. మల్కాజ్‌గిరిలో 49నామినేషన్లు అందగ 41నామినేషన్లు సక్రమంగ ఉన్నట్లు, 8నామినేషన్లు తిరస్కరించబడినట్లు తెలిపారు. కుత్బుల్లాపూర్‌లో 32నామినేషన్లు అందగ వీటిలో 22సక్రమంగ ఉన్నట్లు, 10నామినేషన్లు తిరస్కరించటం బడినట్లు వివరించారు. కూకట్‌పల్లిలో 38నామినేషన్లు అందగ, వీటిలో 26సక్రమంగ ఉన్నట్లు, 12నామినేషన్లు తిరస్కరించబడినట్లు తెలిపారు. ఉప్పల్‌లో 37నామినేషన్లు అందగ వీటిలో 34సక్రమంగ ఉన్నట్లు, 3నామినేషన్లు తిరస్కరించబడినట్లు అధికారులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగ 261 నామినేషన్లు అందగ వీటిలో 190సక్రమంగ ఉండగ, 71నామినేషన్లు తిరస్కరించబడినట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగ ఉన్న ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయాల్లో నామినేషన్ల పరిశీలన కార్యక్రమం జరిగింది.

# జిల్లాలో 22 నామినేషన్ల తిరస్కరణ




నామినేషన్లు పరిశీలిస్తున్న వికారాబాద్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాహుల్‌శర్మ

**వికారాబాద్,నవంబర్ 13, ప్రభాతవార్త:**
అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అసెబ్లీ నియోజకవర్గ అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ల పరిశీలన సోమవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారులు చేపట్టడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 80 నామినేషన్లు దాఖలు కాగా, 22 నామినేషన్లు తిరస్కరించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు తెలిపారు. పరిగి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 26 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, 11 నామినేషన్లు తిరస్కరించబడ్డాయి. వికారాబాద్ ఆసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 19 మంది అభ్యర్థులు నామినేషన్లు ధాఖలు చేయగా, 7 నామినేషన్లు తిరస్కరించబడ్డాయి. తాండూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 28 మంది అభ్యర్థులు నామినేషన్లు ధాఖలు చేయగా, 3 అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించబడ్డాయి. కోడంగల్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 16 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, ఒక అభ్యర్థికి నామినేషన్ తిరస్కరించబడినట్లు రిటర్నింగ్ అధికారులు తెలిపారు.

## ప్రజా కవి కాళోజీ సేవలు మరువలేనివి

సైఫాబాద్, నవంబరు 13 ప్రభాతవార్త: ప్రముఖ ప్రజా కవి కాళోజీ నారాయణరావు తన రచనల ద్వారా తెలంగాణ యువతను మేల్కొలిపారని, తెలంగాణ సాధన కోసం నిరంతరం రచనలు చేశారని భారత జాతీయ లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు కొనియాడారు. కాళోజీ వర్ధంతిను పురస్కరించుకుని సోమవారం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై తన రచనల ద్వారా వెలుగెత్తి చాటి యువతలో చైతన్యం తీసుకువచ్చారని ఆయన వివరించారు. కాళోజి పోరాటాన్ని, రచనలను స్ఫూర్తిగా తీసుకుని నేటి యువతరం అన్యాయాలను ఎదిరించాలని పిలుపునిచ్చారు. కాళోజి తెలంగాణ కోసం చేసిన పోరాటాలను, రచనలు తెలంగాణ ప్రజలు ఎన్నటికి మరువలేరని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజేష్, శారద, యాదయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతాం



సమావేశంలో మాట్లాడుతున్న డా.వి.ఎల్.రాజు

**డా.వి.ఎల్.రాజు హెచ్చరిక**

సైఫాబాద్, నవంబరు 13 ప్రభాతవార్త: సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్దంగా డా.బి.ఆర్. అంబేద్కర్ అశయాలకు భిన్నంగా మనువాద దోపిడీ శక్తులు ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో చేపడతున్న ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని మాల మహానాడు జాతీయ కమిటి హెచ్చరించింది. వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టినా, దానికి మద్దతు ఇచ్చిన రాజకీయ పార్టీలను సమాధి చేస్తామని కమిటి జాతీయ అధ్యక్షుడు డా.వి.ఎల్.రాజు హెచ్చరించారు. సోమవారం హిమాయత్‌నగర్‌లో పరివర్తన లా ఛాంబర్స్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంద కృష్ణమాదిగ చేపట్టిన ఎంఆర్‌పిఎస్ ఉద్యమం ఆవాస్తవాల పునాదులపునాదులపై వచ్చిందని, తెలంగాణ రాష్ట్రంలో మాదిగలు అన్నిరంగాలలో అభివృద్ధి చెందారని, విద్యా, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాలలో ముందువరసలో ఉన్నారని ఆరోపించారు. ఎస్సీ రిజర్వేషన్లలో అన్ని మాదిగజాతి అనుభవించిందని, నిజానికి మాల, ఉపకులాలు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని పూర్తిగా అన్యాయం జరిగిందన్నారు. వర్గీకరణకు వ్యతిరేకంగా ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి దిష్టిబోమ్మలను దగ్ధం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవర్చుకోవాలి



అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన దృశ్యం

చిక్కడపల్లి, నవంబరు 13 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు సేవాగుణాన్ని అలవర్చుకోవాలని చిక్కడపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సింగారపు రమేశ్ గుప్త అన్నారు. సోమవారం చిక్కడపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సింగారపు రమేశ్ గుప్త ఆధ్వర్యంలో స్థానిక వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. కార్యక్రమంలో అన్నదాతలు ప్రొద్దుటూరి నరసింహారావు, ఎం.శంకరయ్య, వీ.బాలయ్య, సంఘం ప్రధాన కార్యదర్శి చేపూరి లక్ష్మణ్, కోశాధికారి సిహెచ్.శ్రీనివాస్, అదనపు కార్యదర్శి ఏ.బాలకుమార్, ప్రాజెక్టు చైర్మన్ టి.రవీందర్‌గుప్త, గుడిశెట్టి శంకరయ్య, సభ్యులు పల్లెర్ల రమేశ్, సురేందర్‌గుప్త, బాలచందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అన్ని దానాలలోకంటే అన్నదానం గొప్పదని, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంఘం సభ్యులు చురుగ్గా పాల్గొనాలన్నారు.

## మాగంటి, అజారుద్దీన్‌ల అభ్యర్థిత్వంపై న్యాయపోరాటం



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న నవీన్‌యాదవ్ తదితరులు

హైదరాబాద్, నవంబర్ 13,ప్రభా తవార్త: జూబ్లీహిల్స్, నియోజకవర్గంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్లలో జరిగిన అవకతవకలపై న్యాయపోరాటం చేస్తామని జూబ్లీహిల్స్ నుంచి స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేస్తున్న నవీన్‌యాదవ్ ఆరోపించారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాన పార్టీల నుంచి పోటీ చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటిగోపీనాథ్ అఫిడవిట్‌లో కుటుంబ వివరాలు సరిగ్గా పొందుపరచలేదని,అలాగే కాంగ్రెస్ అభ్యర్థి అజారుద్దీన్ తమ అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం ఇచ్చారని దీనిపై ఆర్‌వోకు ఫిర్యాదు చేసినా సరైన రీతిలో స్పందించడం లేదన్నారు. దీంతో ఇప్పటికే కేంద్ర ఎన్నికల కమిషన్‌కు మెయిల్ ద్వారా ఫిర్యాదు చేశామన్నారు. అలాగే మంగళవారం రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతోపాటు హైకోర్టులో సైతం కేసు వేసి న్యాయపోరాటం చేస్తామని పేర్కొన్నారు.

## తెలంగాణలో కాంగ్రెస్ విజయం ఖాయం : కోట నీలిమ



పద్మారావునగర్‌లో ప్రచారం చేస్తున్న డాక్టర్ కోట నీలిమ

సికింద్రాబాద్, నవంబర్ 13 ప్రభాతవార్తః బన్సీలా ల్‌పేట్ డివిజన్‌లోని పద్మారా వునగర్ లోని పలు కాలనీలలో సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోట నీలిమ ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం జరిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఖచ్చితంగా అమలు చేసే గ్యారెంటీలను ఇస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే బడుగు బలహీన వార్గల జీవితాల్లో పెను మార్పు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిరం జీవి, నాగేష్ సాయి, రామకృష్ణ పాల్గొన్నారు.

## దీపావళి స్నేహ మిలన్ కార్యక్రమం



దీపావళి స్నేహ మిలన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దానం నాగేందర్, వ్యాపారి వేత్త,సీనియర్ బిఆర్ఎస్ నాయకులు రాజేష్ కుమార్ అగర్వాల్

చార్మినార్, నవంబరు 13 ప్రభాతవార్త : దీపావళీ సందర్భంగా వ్యాపారి వేత్త, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు రాజేష్ కుమార్ అగర్వాల్ ఆధ్వర్యంలో సోమవారం సూరజ్ లేజెండ్‌లో దీపావళీ స్నేహ మిలన్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను వ్యాపారులు శాలువ కప్పి సన్మానించారు. వ్యాపారులు రాజేష్ కుమార్ అగర్వాల్,సురేందర్ అగర్వాల్,ముకుంద్ లాల్ అగర్వాల్,డాక్టర్,అజయ్ కుమార్ అగర్వాల్,కైలాస్ అగర్వాల్,నావల్ బన్సల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## కమిషన్ అంటే కాలయాపనే

### మాదిగ జెఎసి వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి

సైఫాబాద్, నవంబర్ 13 ప్రభాతవార్త : రాష్ట్రంలో మంద కృష్ణ నేతృత్వంలో నిర్వహించిన మాదిగల విశ్వరూపం మహాసభకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ హాజరై ఎస్సీ వర్గీకరణపై ఒక ఉన్నతస్థాయి కమిటీ వేస్తామని ప్రకటన చేయడం మాదిగలను మరోసారి మోసం చేయడమే అని తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, మాదిగ జెఎసి వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. కమిషన్ వేయడం అంటే కాలయాపన చేయడమే అని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ ఉద్యమం విరామం లేకుండా దేశంలో చేస్తున్న ఏకైక ఉద్యమం అని తెలిపారు. మాదిగలు న్యాయమైన డిమాండ్ అయిన ఎస్సీ వర్గీకరణను చేసి తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని అవిశ్రాంతంగా ఉద్యమం చేస్తున్న సంగతి భారతదేశ పాలకులకు తెలుసని, అలాంటి ఉద్యమం గుర్తించి రాష్ట్రానికి వచ్చిన ప్రధాని నరేంద్ర మోడి కమిషన్ల పేరుతో కలయాపన చేయవద్దని, మాదిగలకు ఇంతకుముందే బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో చట్టబద్దత కల్పిస్తామని హామీ ఇచ్చిన సంగతి మరిచిపోయి ఇప్పుడు మళ్లీ మొదటికి వచ్చి ఎస్సీ వర్గీకరణపై కమిషన్ ఇస్తామని ప్రకటించడం మాదిగలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకోవాలని భావిస్తున్నట్లు స్పష్టం అవుతుందన్నారు. 1997లో జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్, 2007లో ఉషా మెహ్రా కమిషన్‌ను కేంద్ర ప్రభుత్వం వేసిందని తెలిపారు. ఆ రెండు కమిషన్లు దేశంలోని మాదిగలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని, వారికి వెంటనే ఎస్సీ వర్గీకరణ చేసి న్యాయం చేయాలని నివేదించారని గుర్తుచేశారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో ఏ కులాలను ఏ విధంగా ఓటు బ్యాంకుగా మలుచుకోవాలో బాగా తెలిసిన వ్యక్తి అని, కానీ ఈ వర్గాలకు ఏ మాత్రం న్యాయం చేయని ఏకైక ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అని అన్నారు.

## నేటి నుంచి మరకత లక్ష్మీ గణపతి ఆలయంలో కార్తీకమాస ఉత్సవాలు



అల్వాల్, నవంబరు 13 ప్రభాతవార్త: అల్వాల్ కానాజీగుడాలోని మరకత లక్ష్మీ గణపతి ఆలయంలో నేటి నుంచి కార్తీక మాస ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఉత్సవాలకు సంబంధించిన వివరాలను ఆలయ వ్యవస్థాపకులు మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి వివరించారు. ఈ నెల 14 మంగళవారం నుంచి నెల రోజులు పాటు కార్తీకమాస ఉత్సవాలు సాగుతాయని తెలిపారు. ప్రతి సోమవారం మహా స్ఫటిక శివ లింగానికి భక్తులుచే సహస్ర లింగార్చన, రుద్ర హోమము ఉంటాయన్నారు. నవగ్రహ దోషాలు నివారణ, విద్య, వివాహ, కీర్తి, ఐశ్వర్య, సౌభాగ్య, ఆయురారోగ్య, మనశ్శాంతి కొరకు ప్రత్యేక పూజలు ఉంటాయని తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం ప్రతి భక్తుడు 121 రూపాయలు విరాళం అందించవచ్చని పేర్కొన్నారు. కార్తీక మాస ఉత్సవాలులో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్ని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలి కోరారు.

## స్మశాన వాటికల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి : అడ్వకేట్ వినోద్



మారేడ్‌పల్లి హిందూ స్మశాన వాటికలో బర్నింగ్ ప్లాట్ ఫ్లారాలను నిర్మించిన దాతలు వినోద్,శ్రీనివాస్

అడ్డగుట్ట, నవంబర్ 13 ప్రభాతవార్త: స్మశాన వాటికల అభివృద్ధికి దాతలు ముందకు రావాలని సీనియర్ అడ్వకేట్ వినోద్, ప్రముఖ వ్యాపార వేత్త శ్రీనివాస్ రావ్‌లు తెలిపారు. తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం 5 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన నిర్మించిన బర్నింగ్ కర్మషెడ్లను వారి కుటుంబ సభ్యులు ప్రారంభించారు. కర్మషెడ్లను నిర్మించేందుకు సహకరించిన దాతలను హిందూ స్మశాన వాటిక వెల్ఫేర్ అసోసియేషన్ కేర్‌టేకర్ సదానంద్, అధ్యక్షులు వెంకటస్వామి, ప్రతినిధులు జి.మల్లేశ్, వెంకటేశ్, లక్ష్మణ్, ఉమా శంకర్, హంసరాజ్, మురళీలు పాల్గొని దాతలకు అభినందనలు తెలియజేశారు.

## అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పది : జంపనప్రతాప్



బోయిన్‌పల్లిలో అన్నదానం చేస్తున్న జంపనప్రతాప్

కంటోన్మెంట్, నవంబర్ 13 ప్రభాతవార్త: అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పదని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. అమావాస్యను పురస్కరించుకొని సోమవారం 1వ వార్డు బాపూజీ నగర్ నల్లపోచమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రేమ్ ముదిరాజ్, దుర్గయ్య,రామారావు, అజిత్ కళ్యాణ్, నర్సింహ్మా, మారుతీ గౌడ్, జహింగీర్ తదితరులు పాల్గొన్నారు.

### బహదూర్‌పుర నియోజకవర్గం నుంచి 12 మంది అభ్యర్థులు పోటీ

చార్మినార్, నవంబరు 13 ప్రభాతవార్త : బహదూర్‌పుర నియోజకవర్గం నుంచి 12 అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేయనున్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ధశరథ్ సింగ్ రాథోడ్ తెలిపారు.

## ఇద్దరి నామినేషన్లు తిరస్కరణ

ధర్నాచౌక్, నవంబర్ 13, ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గంలో నామినేషన్ దాఖలు చేసిన వారిలో ఇద్దరి నామినేషన్లు తిరస్కరించబడ్డాయని ఆర్ఓ లక్ష్మీ నారాయణ తెలిపారు. సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఈనెల 3 నుండి 10 వరకు జరిగిన నామినేషన్లలో ముషీరాబాద్ నియోజకవర్గం నుండి 35 మంది నామినేషన్‌లు దాఖలు చేశారని, ఆ నామినేషన్ల ఉపసంహారణ, పరిశీలనలో భాగంగా ఇద్దరి నామినేషన్లు తిరస్కరించామని అన్నారు. బీజేపీ నుండి నామినేషన్ వేసిన స్నేహారెడ్డి ఏ, బి ఫారం దాఖలు చేయకపోవటం వల్ల ఆమె నామినేషన్ తిరస్కరించబడిందని, అదే విధంగా ఇండిపెండెంట్‌గా నామినేషన్ వేసిన తగరం అనిల్‌కుమార్ ప్రపోజర్స్ 13 మందివి సబ్‌మిట్ చేయగా అందులో నలుగురి అడ్రస్‌లు ముషీరాబాద్‌కు చెందిన వారు కాకపోవటంతో ఆయన నామినేషన్ తిరస్కరించినట్లు ఆర్ఓ తెలిపారు. ప్రపోజర్స్ మినిమం పది మంది ఉండాల్సి ఉండగా అనిల్ కుమార్‌కు సంబంధించి 9 మంది ప్రపోజర్స్ మాత్రమే ఉండటం వల్ల నామినేషన్ తిరస్కరించవలసి వచ్చిందని ఆయన వివరించారు.

### గోవులకు గడ్డి వేసిన భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త



అఫ్జల్‌గంజ్, నవంబర్ 13 ప్రభాతవార్త: కుల, మతాలకు అతీతకంగా గోవులను రక్షించాల్సిన అవసరం, భాద్యత ప్రతి ఒకరిపై ఉందని తెలంగాణ భజరంగ్ సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావు గుప్త అన్నారు. అధిక మాస శ్రావణ అమావాస్య ను పురస్కరించుకుని బుధవారం మహాత్మగాంధీ బస్‌స్టేషన్‌లో ఉన్న గోశాలలో గోవులకు పూజలు చేసి గడ్డివేశారు. ఈకార్యక్రమంలో రంజనీశ్రీరామోజ్, సూర్యశుక్లా,వినిత్‌యాదవ్, వినయ్ తివారి,సునీల్ అగర్వాల్, సునీల్‌తివారి,దిలిప్ తివారి,రామేశ్వర్ తివారి తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగిలో కన్నుల పండువగా 'సదర్' ఉత్సవాలు



నార్సింగిలో సదర్ ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, వైస్ ఛైర్మన్ వెంకటేష్ యాదవ్ తదితరులు

నార్సింగి, నవంబర్ 13 ప్రభాతవార్త : గండిపేట్ మండలంలోని నార్సింగిలో యాదవులు చేపట్టిన "సదర్" ఉత్సవాలు కన్నుల పండువగా జరిగాయి. స్థానిక దున్నపోతులతో పాటు హర్యానకు చెందిన భారీ దున్నపోతులను తీసుకు వచ్చిన యాదవులు వాటిని అందంగా అలంకరించి వాటితో డప్పుల దర్వుకు అనుగుణంగా ఆడుతూ, పాడుతూ నృత్యాలు చేయించారు. దున్నపోతు రెండు కాళ్లను ఎదపై పెట్టుకొని యాదవ సోదరులు చేసిన పలు సాహసోపేతమైన నృత్యాలు ఆహుతులను అబ్బురపరిచాయి. వ్యవసాయం, పశు సంపద అంతరించి పోతున్న తరుణంలో సైతం దున్నపోతులను అందంగా అలంకరించి, పుర వీధులలో భారీ ఊరేగింపుతో నిర్వహించిన సదర్ ఉత్సవాలు చిన్నా, పెద్దలందరిని అలరించాయి. యాదవ సోదరులు తమ దున్నపోతులను అందంగా తయారు చేయడంతో పాటు వినూత్న రీతిలో వాటితో నృత్యాలు చేయించి శభాష్ అనిపించుకున్నారు. నార్సింగితో పాటు చుట్టు పక్కల గ్రామాలకు చెందిన ప్రజలు వందలాదిగా తరలి వచ్చి సదర్ ఉతస్సవాలను తిలకించారు. నార్సింగి మున్సిపల్ వైస్ ఛైర్మన్ గొర్ల వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదర్ వేడుకలలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పాల్గొని యువతతో కలిసి ఆడిపాడారు. అనంతరం ఆయన మాట్లాడు తూ పండగలు మన సంస్కృతి, సాంప్రదాయాలను భావి తరాలకు అందించేందుకు ఉపకరిస్తాయన్నారు. పెద్దలంతా మన ధర్మంను ఆచరిస్తూ, బిడ్డలతో కూడా ఆచరింపచే యాలన్నారు. ఈ వేడుకల్లో రంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తలారి మల్లేష్ ముదిరాజ్, గండిపేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మా, సీనియర్ నేత పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, బండ్లగూడ జాగీర్ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, టీఆర్ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్, గండిపేట్ మండలానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు గొల్ల నాగేష్ యాదవ్, మేకల ప్రవీణ్ యాదవ్, ప్రశాంత్ యాదవ్, పొన్న రమేష్, పత్తి శ్రీకాంత్, రాజేష్, రాజులతోపాటు పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు. ఈ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరుగకుండా నార్సింగి ఇన్‌స్పెక్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

## బిఆర్ఎస్ విధి విధానాలు, సంక్షేమ కార్యక్రమాలు నచ్చడం వల్లే పలువురి చేరికలు

**ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు**



కృష్ణారావు సమక్షంలో పార్టీలో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

కూకట్‌పల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త : బిఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలు, సంక్షేమ కార్యక్రమాలు నచ్చడం వల్లే పలువురు తమ పార్టీవైపు మొగ్గుచూపుతున్నారని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. సోమవారం కెపిహెచ్‌బికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు బైరెడ్డి రాధికరెడ్డి మాధవరం కృష్ణారావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆమెతో పాటు మరో 50మంది కాంగ్రెస్ కార్యకర్తలు, బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాలుగా కానీ పనులు నేడు ముఖ్యమంత్రి కెసిఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావులు చేసి చూపించారని, ఇటువంటి అభివృద్ధి కొనసాగాలంటే మళ్ళీ తిరిగి ముఖ్యమంత్రి కెసిఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావులు గెలుపొందాలనే ఉద్దేశ్యంతో బిఆర్ఎస్‌లో చేరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్ బాబురావు, కెపిహెచ్‌బి నాయకురాలు జ్యోతిరావు తదితరులు పాల్గొన్నారు.

**లోక్‌సత్తా పార్టీ నాయకుల చేరిక..** అల్లాపూర్ లోక్‌సత్తా పార్టీకి చెందిన షేక్ వాసిం, షేక్ అజీజ్‌తో పాటు 35మంది ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎల్లప్పుడు మైనార్టీ సంక్షేమం కొరకు పాటుపడతారని, ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. ఒకపక్క అభివృద్ధి మరొకపక్క సంక్షేమం మరోపక్క మతసామరస్యాన్ని పాటిస్తూ అందరూ అన్నదమ్ములవలే కలిసి ఉండేటల్లు శాంతిభద్రతలు కల్పిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నామని తెలిపారు.

## యువత చూపు బిఆర్ఎస్ పార్టీ వైపు

**శేరిలింగంపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ**

**బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆరెకపూడి గాంధీ ఇంటింటి ప్రచారం**



గోపన్‌పల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న ఆరెకపూడి గాంధీ, సాయిబాబా

సైబరాబాద్ ప్రతినిధి, నవంబరు 13 ప్రభాతవార్త : తెలంగాణ యువత నేడు బిఆర్ఎస్ వైపు చూస్తుందని, రాబోయే తరాల బంగారు భవిష్యత్తు బిఆర్ఎస్‌తోనే సాధ్యమని తెలంగాణ ప్రజలు, యువత భావిస్తున్నారని శేరిలింగంపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ చేస్తున్న అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులవుతున్న ఎంతోమంది యువత నేడు బిఆర్ఎస్ పార్టీలో స్వచ్ఛందంగా చేరుతున్నారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్‌పల్లి, తాండా, ఎన్‌టిఆర్ నగర్, తాజ్‌నగర్ కాలనీల్లో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అరెకపూడి గాంధీకి స్థానిక మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అంతకుముందు ఎన్‌టిఆర్‌నగర్‌లోని నల్లపోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అరెకపూడి గాంధీ మాట్లాడుతూ ఐటి కారిడార్‌కు ఆనుకొని ఉన్న గోపన్‌పల్లి ప్రాంతం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు నగరంతో సంబంధం లేకుండా, ఎటువంటి అభివ ృద్ధి జరుగకుండా ఉండేదన్నారు. కానీ తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, ఐటి శాఖ మంత్రి కెటిఆర్‌ల సహకారంతో ప్రత్యేక నిధులతో గోపన్‌పల్లి ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి పథం దిశగా తీసుకువెళ్లినట్లు తెలిపారు. ముఖ్యంగా ఎన్‌టిఆర్‌నగర్, తాజ్‌నగర్ ప్రాంతాల్లో కనీస మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుండేవారని, నేడు ఈ బస్తీల్లో పూర్తి మౌలిక వసతులను కల్పించడం జరిగిందన్నారు. గోపన్‌పల్లి ప్రాంతానికి సరైన రహదారి సౌకర్యం సైతం గతంలో లేకపోగా, కోట్లాది రూపాయల నిధులతో రహదారులను అభివ ృద్ధి చేసి, ప్రజా రవాణాను మెరుగుపర్చిన విషయాన్ని గుర్తుచేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మరోసారి విజయం సాధించి నియోజకవర్గం గడ్డపై గులాబీ జెండాను ఏగురవేసేందుకు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారన్నారు. గత తొమ్మిదేళ్ల కాలంలో జరిగిన అభివ ృద్ధిని గమనించి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓటువేసి తనను మరోసారి గెలిపించాలని కోరారు. అనంతరం మియాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలకు చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీల యువత స్థానిక బిఆర్ఎస్ నాయకుడు అన్వర్ షరీఫ్ ఆధ్వర్యంలో మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై పార్టీలో చేరిన యువకులను బిఆర్ఎస్ కండువాలతో ఆహ్వానించారు. అనంతరం గాంధీ మాట్లాడుతూ నేడు తెలంగాణ రాష్ట్రంలోని యువత కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, తమ ఉజ్వల భవిష్యత్తు కోసం మరోసారి కెసిఆర్‌ను ముఖ్యమంత్రిని చేసేందుకు ముందుకు వస్తున్నారన్నారు. ముఖ్యంగా గత తొమ్మిదిన్నరేళ్ల కాలంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివ ృద్ధి కోసం 9వేల కోట్ల రూపాయల నిధులతో అభివ ృద్ధి పనులు చేపట్టామని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలను, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో జరిగిన అభివ ృద్ధిని చూసి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓటువేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ మరోసారి విజయం సాధించి హ్యాట్రిక్ నమోదు చేయడం ఖాయమని, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కానుకగా అందించేందుకు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్ ముదిరాజ్, రాజు నాయక్, చెన్నంరాజు, సత్యనారాయణ, అనీల్, విజయ్‌భాస్కర్ రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రాగం జంగయ్యయాదవ్, నరేష్,సతీష్ ముదిరాజ్, అంజమ్మ, రాజు ముదిరాజ్, జగదీష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## దీపాలు వెలిగిస్తుండగా.. చీరకు నిప్పంటుకొని భార్యాభర్తలు మృతి



మల్కాజిగిరి, నవంబరు 13 ప్రభా తవార్త: ప్రమాదవశాత్తు చీరకు నిప్పు అంటుకొని భార్యాభర్తలు మృతి చెందిన సంఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి, మల్కాజిగిరి ప్రేమ్ విజ యనగర్ కాలనీ వెంకటేశ్వర అపార్ట్మెం ట్లో రైల్వే రిటైర్డ్ ఉద్యోగి రాఘవరావు (82) అతని సతీమణి రాఘవమ్మ (79) నివాసం ఉంటున్నారు. ఆదివారం ఆదివారం దీపావళి దీపావళి పండుగ కావడంతో ఏడు గంటల సమయంలో సుమారు 7 గంటల సమయంలో సమయంలో దీపాలు వెలిగిస్తున్న సమయంలో చీర అంటుకుని కాలిన గాయాలతో భర్త వద్దకు వెళ్లడంతో రాఘవరావుకు మంటలు అంటుకొని తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. రాఘవమ్మకు తీవ్ర గాయాలు కావడంతో హాస్పిటల్‌కు తరలించగా 80 శాతం కాలిపోవడంతో గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పోలింగ్ స్టేషన్లు పరిశీలన

నార్సింగి, నవం బర్ 13 ప్రభాత వార్త : రాజేంద్ర నగర్ నియోజక వర్గం లోని పలు పోలింగ్ స్టేషన్ లను అసెంబ్లీ జెనరల్ అబ్జర్వర్, ఐఏఎస్ అధికారిణి శిల్పాగుప్త పరిశీ లిం చారు. బుద్వే ల్‌లోని మండల పరిషత్ ప్రా థమిక పాఠశాల, ఎవిఎం పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ భూత్‌లను సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు. ఓటర్లు, ఎన్నికల సిబ్బంది కోసం ప్రతీ బూత్‌లో మంచినీరు, మరుగుదొడ్లు, కుర్చీలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఓ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

### రాజేంద్రనగర్‌లో ఏడు నామినేషన్లు తిరస్కరణ

నార్సింగి, నవంబర్ 13 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో 33.మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా, ఇందులో 26.నామినేషన్లు నిబంధనలకు లోబడి ఉన్నాయని, నిబందనల ప్రకారం లేని 7.నామినేషన్లను తిర్కరించడం జరిగిందని ఆర్.ఓ మల్లయ్య వివరించారు. స్క్రూటీన్లో ఎన్నికల అధికారులమంతా కలిసి ప్రతీ నామినేషన్‌ను క్షుణ్ణంగా పరిశీలించామని తెలిపారు. 15.వ,తేదీన నామినేషన్ల ఉప సంహారణ ఉంటుందని, ఉప సంహారణ తరువాత సాయంత్రం 5.గంటలకు బరిలో నిలిచే అభ్యర్థుల ఫైనల్ లిస్టును విడుదల చేస్తామని ఆర్.ఓ మల్లయ్య స్పష్టం చేశారు.

## మల్‌రెడ్డి గెలుపును ఎవరూ ఆపలేరు
### -సభావత్ మధుకర్ నాయక్


కాంగ్రెస్ ప్రచార సభలో మాట్లాడుతున్న మధుకర్

**యాచారం నవంబరు13,ప్రభాతవార్త :** మల్‌రెడ్డి రంగారెడ్డి గెలుపును ఎవరూ ఆపలేరని సభావత్ మధుకర్ నాయక్ పేర్కొన్నారు. మండల పరిధిలోని మంతన్ గౌరెల్లి ప్రచారంలో భాగంగా మల్‌రెడ్డి రంగారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి గెలుపు కోసం మధుకర్ స్వయంగా 30వ తేది వరకు పాదరక్షకములు లేకుండా మాంసం ,మధ్యం మనేస్తు పాక్షిక ఉపవాస దీక్ష చేపట్టారు. గెలుపే లక్ష్యంగా స్వచ్ఛందంగా నిజాయితీగా దీక్ష చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పార్టీ కోసం నిరంతరం శ్రమంచే మధుకర్‌ను మల్‌రెడ్డి రంగారెడ్డి శాలువాతో సన్మాంచి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ అంటే ఎంతో విలువలతో కూడుకున్నదని త్యాగాలకు నిదర్శనమని గుర్తు చేశారు. మధుకర్ లాంటి యువకులు సమాజంలో ఉండి చైతన్య పరుస్తూ నిజాయితీగా పార్టీ కోసం పని చేసే వాళ్లకు కాంగ్రెస్ పార్టీలో సముచిత న్యాయం ఉంటుందని మనంతరం నిజాయితీగా పార్టీ కోసం కృషి చేయాలని కోరారు.

## ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం
### -మర్రి నిరంజన్ రెడ్డి

**ఆదిభట్ల నవంబరు13,ప్రభాతవార్త :** పార్టీ నాయకులు ,కార్యకర్తలు సమన్వయంతో పని చేస్తూ ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ పార్టీకి అధిక మెజార్టీ తీసుకువచ్చేలా కృషి చేయాలని సీనియర్ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఆదిభట్ల పరిధిలోని ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నాయకులు,కార్యకర్తలు ప్రజల్లో ఉండీ స్వచ్ఛందంగా కృషి చేస్తున్నారని ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న వ్యతిరేక విధానాలను గుర్తిస్తూ కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఇతర పార్టీ నుండి కాంగ్రెస్ వైపు ఎంతోమంది నాయకులు కార్యకర్తలు వచ్చి చేరుతున్నారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ నాయకులు ఎన్ని చెప్పినా ప్రజలు వినే పరిస్థితిలో లేరని అన్నారు. డిసెంబర్ 3న రాష్ట్రంలో ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడుతుందని ప్రభుత్వం ఏర్పడ్డాక నిరుపేదల సంక్షేమ కోసం ప్రథమ సంతకం ఉంటుందని పేర్కొన్నారు. సమ సమాజ నిర్మాణం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ప్రజలు చైతన్యవంతమై కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.

## కరీంపూర్ ప్రజలంతా బీఆర్ఎస్ వైపే
### - బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సుందరి అనిల్


కరీంపూర్ గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్న మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు సుందరి అనిల్

**కోట్‌పల్లి, నవంబరు 13, ప్రభాతవార్త :** వికారాబాద్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే మెతుకు అనంద్ అన్న గెలుపులో కరీంపూర్ ప్రజలంతా ముందుంటారని కోట్‌పల్లి మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుందరి అనిల్ అన్నారు. సోమవారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని కరీంపూర్ గ్రామంలో ఎన్నికలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ... ప్రజలను ఇబ్బంది పెట్టె వారిని కాకుండా ప్రజలతో ఉండే ఎమ్మెల్యే మెతుకు అనంద్‌కు ఓటు వేసి గెలిపించాలన్నారు. మన ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. రైతులకు రైతుబంధు, రైతుబీమా, పేదల పెళ్ళిల కోసం కళ్యాణాలక్ష్మి,షాదిముబారక్,వృద్దులకు వికాలాంగులకు పింఛన్లు,ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత ఒక మన ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గ్రామస్థులు అందరూ కారు గుర్తుకు ఓటు వేసి మెతుకు అనంద్‌ను మళ్లి రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించేంతవరకు నిద్రపోమని అన్నారు. వికారాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని వారు దీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాదత్, పార్టీ నాయకులు గ్రామస్థులు తదితరులు పాల్గోన్నారు.

## వచ్చేది ఇందిరమ్మ రాజ్యమే
### -కాంగ్రెస్ మండల బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ ముదిరాజ్

**కోట్‌పల్లి నవంబరు 13,ప్రభాతవార్త;** వచ్చేది తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం అని వికారాబాద్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలపు ఖాయమని కోట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. సోమవారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని ఎన్నారం గ్రామంలో ఎన్నికల భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు గురించి ఇంటింటికి వెళ్ళి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. గత పది సంత్సరాల నుంచి తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులే తప్పా బీఆర్ఎస్ ఏమి చేయలేదన్నారు. తెలంగాణ నిరుద్యోగులకు ఉద్యోగలు ఇవ్వకుండా మోసం చేశారన్నారు. గత కాంగ్రెస్ పార్టీ హయంలో ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. పేదల కోసం ఇలాంటివి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత ఒక కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఒక మోసపూరితమైన పార్టీ అని ప్రజలను నిండ ముంచారన్నారు. తెలంగాణ వస్తే ఇంటికో ఉద్యోగం ఇస్తామన్నాని నిరుద్యోగులను మోసం చేశారన్నారు. తెలంగాణలో రాష్ట్రంలో వికారాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మె పరిస్థితి ప్రజలు లేరన్నారు. ఈ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో వెంకట్‌రాంరెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.


ఎన్నారం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి వెళ్ళి ఓటర్లుతో మాట్లాడుతున్న బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ ముదిరాజ్

# ఆనంద్‌ను గెలిపించి జీవితంలో ఆనందం నిలుపుకోండి
### - ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ సబిత


గిరిగేట్‌పల్లిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ సబిత

**వికారాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్‌ను గెలిపించి మీ జీవితాల్లో ఆనందం నిలుపుకోవాలని ఎమ్మెల్యే ఆనంద్ సతీమణి డాక్టర్ సబిత అన్నారు. సోమవారం నాడు వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని గిరిగేట్‌పల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించి కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోని రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. వికారాబాద్ అంటేనే వికారంగా ఉండేదని ఎమ్మెల్యేగా ఆనంద్ గెలుపొందాకనే ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల కోసం గత పాలకులు కనీస ప్రయత్నం కుడా చేయలేరన్నారు. ఎమ్మెల్యే ఆనంద్ గెలిచాక ప్రభుత్వ మెడికల్ కళాశాలను వికారాబాద్‌లో ఏర్పాటు చేయడం జరిగిందని అమె గుర్తు చేశారు. అత్యవసర సేవలు సైతం వికారాబాద్‌లోని ప్రభుత్వం మెడికల్ కళాశాలలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి అయిన మెతుకు ఆనంద్ భారీ మోజార్టీతో గెలిపించాలని అమె కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు లంక పుష్పలత రెడ్డి, మోముల స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# తూంకుంట మున్సిపాల్టీలో కాంగ్రెస్ రోడ్‌షో
### -కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తుంది
### -మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్


తూంకుంట మున్సిపాల్టీలో జరిగిన రోడ్‌షోలో మాట్లాడుతున్న మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్, పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్, జైపాల్‌రెడ్డి తదితరులు

**శామీర్‌పేట, నవంబరు 13, ప్రభాతవార్త** తూంకుంట మున్సిపాల్టీలోని వివిధ గ్రామాలలో (వివిధ వార్డులలో) మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్ పర్యటించి రోడ్‌షో నిర్వహించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. సోమవారం శామీర్‌పేట మండల తూంకుంట మున్సిపాల్టీలోని ఉప్పరిపల్లి, అంతాయిపల్లి, బిట్స్‌కాలనీ, మందాయిపల్లి, పోతాయిపల్లి, ఎలిగలగూడ, దేవరయాంజాల్, శివశివాని కాలనీ, తూంకుంట గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ రోడ్‌షో, ఇంటింటి ప్రచారాన్ని వజ్రేశ్‌యాదవ్ నిర్వహించారు. తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాల్లో కాంగ్రెస్ రోడ్‌షో, ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో ఆయనతో పాటు మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్, మరి కొందరు కాంగ్రెస్ నాయకులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగ పాల్గొన్న మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ ప్రజలు మార్పు కోరుతున్నారని, కాంగ్రెస్ పార్టీకి గ్రామాల్లో అపూర్వ స్పందన వస్తుందని అన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింట పర్యటించి కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించటం జరుగుతుందన్నారు. దళితులు 40ఏళ్ల నుంచి భూములు సాగు చేసుకుంటున్నా ప్రభుత్వం పట్టాలు ఇవ్వలేదన్నారు. మున్సిపాల్టీలో ఇండ్లు నిర్మించుకోవాలన్నా ఇబ్బందికరంగ మారిందని అవినీతి కొనసాగుతుందన్నారు. ఇష్టానుసరంగ మున్సిపాల్టీలో ఇంటి పన్నులు వేస్తున్నారని ఆయన విమర్శించారు. మల్లారెడ్డి ప్రజాప్రతినిధులకు విలువలు ఇవ్వటం లేదన్నారు. దేవరయాంజాల్‌ల్లోని దేవాలయ భూముల్లో ఎవరు ఎవరు ఎంత కబ్జాలు చేశారో, కమిటీ వేసి న్యాయం జరిగేలా ప్రయత్నం చేస్తానన్నారు. స్థానికులకు ప్లాట్ల పట్టాలు ఇవ్వకుండ స్థానికేతరులతో గుడిసెలు వేయిస్తున్నారని ఆయన ఆరోపించారు. దేవరయాంజాల్ గ్రామస్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు ఆయన విమర్శించారు. మేడ్చల్ నియోజకవర్గం సమస్యలకు నిలయంగ మారిందన్నారు. మాస్టర్ ప్లాన్ తయారు చేసి పరిష్కరిస్తామన్నారు. డంపింగ్‌యార్డు సమస్యలను పరిష్కరిస్తామని, మేడ్చల్‌లో ప్రభుత్వ మెడికల్ కాలెజీ తీసుకవస్తానని, లేదంటే మళ్లీ ఓట్లు అడగను అని ఆయన అన్నారు. పేదల సమస్యలను పరిష్కరించటానికి, అదే విధంగ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. మేడ్చల్‌లో రాజరికపాలన చేస్తున్నారని మంత్రి మల్లారెడ్డిపై వజ్రేశ్‌యాదవ్ పలు ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో కుటుంబపాలన సాగుతుందని, మేడ్చల్‌లో పలు చోట్ల టెనెంట్ భూములు ఎస్టీలవి అక్రమంగ కొనుగోలు చేస్తున్నారని విమర్శించారు. తాను ఎమేల్యేగా గెలిచాక ఎస్సీ టలకు భూములు ఇప్పిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు టిపిసిసి కార్యదర్శి మహిపాల్‌రెడ్డి, నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, బి.బ్లాక్ అధ్యక్షులు మహేశ్‌గౌడ్, తూంకుంట మున్సిపాల్టీ పార్టీ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, శామీర్‌పేట మండల అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, ఎంపిపల్లి మండల అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, మాజీ జడ్పీటిసి పి.బాలేశ్, వైస్‌ఎంపిపి ఎం.శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ ఎస్.మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆర్.భరత్‌సింగ్, టి.లింగంగౌడ్, లక్ష్మినారాయణ, రాంచందర్‌యాదవ్, శ్రీనివాస్‌యాదవ్, యు.వెంకటేశ, శ్రీనివాస్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, జి.రాముయాదవ్, గిరి, మురళిగౌడ్, పలువురు నాయకులు, పాల్గొన్నారు.

..అలియాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ బైక్ ర్యాలీ..

శామీర్‌పేట మండలం అలియాబాద్ గ్రామంలో పెద్ద ఎత్తున మండల కాంగ్రెస్ నాయకులు కె.కృష్ణారెడ్డి, జి.వెంకటేశ, పలువురు కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేశ్‌యాదవ్ గెలుపు కోసం బైక్‌ర్యాలీ జరిగింది. కాంగ్రెస్ నాయకులు జి.వేణుగోపాల్‌రెడ్డి, వై.శంకర్‌గౌడ్, బి.నర్సింలుయాదవ్, వైస్‌ఎంపిపి శ్రీనివాస్‌రెడ్డి, పలువురు బిఆర్ఎస్, బిజెపిల నుంచి పలువురు నాయకులు మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# శామీర్‌పేట శివాలయంలో మాస శివరాత్రి ప్రత్యేక పూజలు


శామీర్‌పేటలోని శివాలయంలో మాసశివరాత్రి సందర్భంగ పూజలు జరిగిన దృశ్యం


శివాలయంలో కొలువుదీరి పూజలు అందుకున్న శ్రీభవాని రామలింగేశ్వరస్వామి

**శామీర్‌పేట, నవంబరు 13, ప్రభాతవార్త** శామీర్‌పేట మండల కేంద్రంలోని శ్రీభవాని రామలింగేశ్వరస్వామి (శివాలయం) ఆలయంలో మాస శివరాత్రిని పురస్కరించుకున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు గడియారం మురళీధర్‌శర్మ ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్చరణల మద్య స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రూద్రాభిషేకం, మంత్రపుష్పం, అర్చన తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తూంకుంటకు చెందిన హరిహర భజన మండలి సభ్యులు భజనలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

# ఘనంగా దీపావళీ వేడుకలు
### -భక్తితో పూజలు
### -కొనుగోళ్లతో మార్కెట్ కిటకిట


ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లో బొమ్మల కొలువు ఏర్పాటు చేసిన కుటుంబసభ్యులు

**ఘట్‌కేసర్, నవంబర్ 13, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలంలో దీపావళీ వేడుకలు ఘనంగా జరిగాయి. మున్సిపాలిటీ, గ్రామాల్లో ఇంటింటా వెలుగులతో పండుగ కళ సంతరించుకుంది. ఇళ్లను మామిడి తోరణాలు, బంతిపూలతో అలంకరించారు. ప్రజలు ఇళ్లలో శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు, కేదార గౌరీనోములు భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. అమ్మాయిలు బొమ్మల కొలువులు ఏర్పాటు చేసి లక్ష్మీదేవి అమ్మవారిని పూజించారు. దుకాణాలు, కార్యాలయాల్లో యాజమానులు లక్ష్మీపూజలు నిర్వహించారు. ఘట్‌కేసర్, కొండాపూర్, ఎన్ఎఫ్‌సినగర్, చౌదరిగూడ, వెంకటాద్రిటౌన్‌షిప్, మక్తా, ఘణాపూర్, వెంకటాపూర్, మర్రిపల్లిగూడ తదితర గ్రామాల్లో దీపావళీ పర్వదినాన్ని ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఆకాశంలో బాణాసంచా మెరుపులు, శబ్దాలు సందడిచేశాయి. భారీశబ్దాలు, తారాజువ్వల కాంతులతో నింగంతా తళతళలాడింది. చిన్నా పెద్దా టపాసులు కాల్చుతూ ఆనందాన్ని పంచుకున్నారు. దీపావళీ సందర్భంగా ఘట్‌కేసర్ పట్టణంలో ప్రమిదలు, పూలు, పళ్లు, గుమ్మడికాయలు, అరటికొమ్మలు, టపాకాయలు, మిఠాయిల విక్రయాలు జోరుగా జరిగాయి. పూలు, పళ్ల వ్యాపారాలు ధరలు పెంచి వినియోగదారుల నుంచి అధికంగా వసూలు చేశారు. పండగ సందర్భంగా గత రెండు రోజులుగా మార్కెట్ కొనుగోళ్లతో రద్దీగా మారింది. పండగ సందర్భంగా పలువురు ఇళ్లు, దుకాణాలు, సంస్థలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఛైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, రైతుబంధుసమితి సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డిలతో పాటు సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, సొసైటీ డైరెక్టర్లు, వార్డుసభ్యులు, కౌన్సిలర్లు ప్రజలకు దీపావళీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# మండల ఎరుకల సంఘం ఏకగ్రీవ తీర్మానం

**శామీర్‌పేట, నవంబరు 13, ప్రభాతవార్త** శామీర్‌పేట మండల ఎరుకల సంఘం నాయకులు, సభ్యులు ఏకగ్రీవ తీర్మాణం చేశారు. శామీర్‌పేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్యల ఆధ్వర్యంలో మండల ఎరుకల సంఘం నాయకులు, సభ్యులు సమావేశమైన మల్లారెడ్డికి మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మాణం చేశారని వారు అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రభుత్వానికి మద్దతు తెలుపుతూ ఏక గ్రీవ తీర్మాణం చేసి ఆ పార్టీలో చేరారని వారు అన్నారు.

# మృత్యుంజయురాలు 'ముసలమ్మ'
### - 24గంటల పాటు మురుగకాల్వలోనే ..
### - గుర్తించి బయటకు తీసిన కుటుంబసభ్యులు

**తాండూరు, నవంబరు 11, ప్రభాతవార్త :** ఓ 75ఏళ్ల ముసలమ్మ మృత్యువుని జయించింది. సుమారు 24గంటల పాటు మురుగు కాల్వలో పడి మృత్యుంజయురాలుగా నిలిచింది. అందరిని ఆశ్చర్యానికి గురిచేసిన ఈ సంఘటన వికారాబాద్ జిల్లా తాండూరులో వెలుగులోకి వచ్చింది. ఇందుకు సబందించి బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. తాండూరు పట్టణం హైదరాబాద్ రోడ్డు మార్గంలో గీతామందిర్ దగ్గర కోస్గి శ్రీనివాస్ నివాసముంటున్నాడు. శ్రీనివాస్ తల్లి కోస్గి భారతమ్మ(75) పక్ష్యవాతంతో బాధపడుతుంది. ఆదివారం మధ్యాహ్నం ఇంటి నుం డి బయటకు వెళ్లింది. భారతమ్మ ఇంటిదగ్గర కనిపించకపోవడంతో కుమారుడు శ్రీనివాస్ ఇంటి పరిసరాలతో పాటు పట్టణంలోని ప్రధాన ప్రాంతాలలో వెతికినా కినిపించలేదు. దీంతో సోమవారం మధ్యాహ్నం అనుమానంతో ఇంటిముందు ఉన్న మురుకాల్వలో తొంగి చూడగా ముసలమ్మ కనిపించింది. వెంటనే మున్సిపల్ కార్మికుల సహాయంతో భారతమ్మ ను బయటకు తీసి పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆసు పత్రిలో చికిత్స అందిస్తున్నట్లు భారతమ్మ కుమారుడు శ్రీనివాస్ తెలిపారు.

## కాంగ్రెస్ పథకాలకు ప్రజల ఆదరణ మెండు
### -మండల ఎస్సి సెల్ ప్రెసిడెంట్ తలారి వెంకటయ్య


మంగ్రాస్‌పల్లి గ్రామంలో ఇంటింట ప్రచారం నిర్వహిస్తున్నా నాయకులు

**బంట్వారం, నవంబరు 13, (ప్రభాతవార్త) :** నేడు రాష్ట్రంలో జరుగుతున్న సాదరణ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటిలకు ప్రజల నుండి ఆదరణ మెండుగా లభిస్తుందని మండల ఎస్సి సెల్ ప్రెసిడెంట్ తలారి వెంకటయ్య పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని మంగ్రాస్‌పల్లి గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఏ గ్రామానికి వెళ్ళిన ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటిలతో ఎంతో ఉత్సహంతో ముందుకు వస్తున్నారని చెప్పారు. ఇందుకు సోనియా గాంధీ హామి ఇచ్చిన ఆరు గ్యారంటీలే తమకు ఎంతో ఉత్తేజ ఇచ్చిందని ప్రజలు పేర్కొంటున్నారని తెలియజేశారు. అయితే గత పదేళ్ళనుండి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను ఎన్నో మోసాలకు గురిచేసిందని, ఉద్యోగాల పేరిట నిరుద్యోగులను వంచించిదని చెప్పుకొచ్చారు. వీటివల్లా విసిగిపోయిన ప్రజలు ఎలాగైన బీఆర్ఎస్‌ను గద్దె దించి, ఇందిరమ్మ రాజ్యం తేవాలని కంకణబద్దులై కదిలివస్తున్నారని వాక్యానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం కార్యదర్శి హరిశ్వర్‌రెడ్డి, సీనియర్ నాయకులు పురుషోత్తం రెడ్డి, శాఖం రాములు, నర్సిములు, వీరేశం, ఇషాఖ్, పంది వెంకటయ్య, సుదర్శన్, వడ్ల నర్సిములు, చిట్టెంపల్లి నర్సిములు తదితరులు పాల్గోన్నారు.

## భక్తి శ్రద్ధలతో దీపావళి సంబురాలు


దీపావళి సంబురాలు చేసుకుంటున్న చిన్నారులు

**షాబాద్, నవంబర్ 13, ప్రభాతవార్త :** దీపావళి పండుగను పురస్కరించుకుని ఆదివారం షాబాద్ మండలంలో అన్ని గ్రామాల ప్రజలు ఆనందోత్సహాలతో ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. టపాకాయాలు, దీపాలు, బొమ్మల కొలువులతో ఘనంగా జరుపుకున్నారు. మామిడి తోరణాలు, బంతి పూలు, విద్యుత్ దీపాలతో దుకాణ సముదాయాలను అలకరించారు. వ్యాపారులు లక్ష్మి పూజ చేశారు. ఇళ్లను దీపాలతో అలంకరించి లక్ష్మీదేవికి స్వాగతం పలికారు. చిన్న, పెద్ద తేడా లేకుండా బాణసంచా కాల్చి అంగరంగ వైభవంగా సంబురాలు చేసుకున్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం


ఆర్థిక సహయం అందజేస్తున్న ఎస్.నారాయన్‌రెడ్డి, లొంక నర్సిములు

**పెద్దేముల్, నవంబరు 13, ప్రభాతవార్త:** బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. మానవసేవే మాదవసేవ అన్న చందంగా బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తు భరోసా కల్పిస్తున్నారు. పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామానికి చెందిన కూరటి లక్ష్మయ్య మృతి చెందడంతో బాధిత కుటుంబానికి పెద్దేముల్ ఎపీఎస్‌సిఎస్ డైరెక్టర్ ఎస్.నారాయన్‌రెడ్డి రూ.5 వేలు, ముదిరాజ్ సంఘం తరపున హన్మాపూర్ మాజీ సర్పంచ్ లొంక నర్సిములు రూ.4వేలు అందజేసారు. మంబాపూర్ గ్రామానికి చెందిన వడ్డె చంద్రమ్మ మృతిచెందడంతో బాధిత కుటుంబానికి ఎస్.నారాయన్‌రెడ్డి రూ. 5 వేలు అందజేసారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోయిని నారాయణ, సీనియర్ నాయకులు రాధక్రిష్ణరెడ్డి, యండి మైపూస్, డైరెక్టర్ తాడి అంజిలయ్య, మాజీ వార్డు మెంబర్ నర్సిములు, గొబ్బురు రాములు, సంగెం వెంకటయ్య, టి.రాములు, బాలప్ప, ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపిటిసి సందని


మల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న మాజీ ఎంపిటిసి సందని

**యాచారం నవంబరు13,ప్రభాతవార్త :** నల్లవెల్లి మాజీ ఎంపిటిసి సందని మల్‌రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో మల్‌రెడ్డి రంగారెడ్డి పర్యటించారు. నాయకులు, కార్యకర్తలు, మహిళలు మల్‌రెడ్డి ఘనస్వాగతం పలికారు. అనంతరం మాజీ ఎంపిపిలు రాచర్ల వెంకటేశ్వర్లు, రమావత్ జ్యోతి శ్రీనివాస్ నాయక్, పార్టీ మండల అధ్యక్షుడు మస్కి నరసింహులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి మట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. గులాం సందని కాంగ్రెస్‌లోకి రావడంతో మరింత బలం చేకూరిందని త్వరలో ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎంతోమందికి కాంగ్రెస్ పార్టీలో చేరే ఆసక్తి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

**తలకొండపల్లి నవంబరు13,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన సొప్పరి యాదయ్య మరణించడంతో ఈ విషయం తెలుసుకున్న మండల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి 3వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ కోలా కృష్ణయ్య, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు ఎదుల రాజు, ఉపాధ్యక్షుడు కానుగుల జంగయ్య, విజేందర్ యాదవ్, మల్లేష్, చెన్నయ్య, గురువయ్య, జంగయ్య, బొంబాయి రాజు, శ్రీను, కోలా అశోక్, తదితరులు ఉన్నారు.

**అంతారం గ్రామంలో :** మండల పరిధిలోని అంతారం గ్రామ బిఆర్ఎస్ నాయకుడు చంద్రయ్య మామ పుణ్యమూర్తి అంజయ్య కొడుకు లింగయ్య మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ మృతదేహనికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆర్థిక సహాయంగా 5వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటయ్య రాములు యాదవ్, చంద్రయ్య, నరేష్ గౌడ్, వెంకటయ్య, శేఖర్, కుమార్, కృష్ణ, శీను, రవి, శంకర్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

